ఫిర్యాదులు నేరుగా అందజేయొచ్చు

• సిఇఒ ఎంకె మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతిరోజూ సాయంత్రం 4, 5 గంటల మధ్య ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను, విజ్ఞాపనలను తమకు నేరుగా రాష్ట్ర సచివాలయంలో అందజేయొచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యాలయ పనిదినాలతోపాటు ప్రభుత్వ సెలవు దినాల్లోనూ తమ కార్యాలయంలో ఫిర్యాదులు, విజ్ఞాపనలను అందజేయవచ్చన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో ఫిర్యాదులను స్వీకరించే సదుపాయం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నెంబరు 129లో ఫిర్యాదు సెల్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

రూ.47.49 కోట్ల సొత్తు స్వాధీనం

ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.47.49 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సిఇఒ ఎంకె మీనా తెలిపారు. ఇందులో రూ.17.85 కోట్లు నగదు, రూ.8.82 కోట్లు విలువ చేసే మద్యం, రూ.1.63 కోట్లు విలువ చేసే డ్రగ్స్, ఎన్నికల్లో ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఉచితాలు రూ.1.56 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు రూ.12.36 కోట్లు విలువైన వస్తువులతోపాటు రూ.5.24 లక్షలు విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-గార్లదిన్నె (అనంతపురం జిల్లా)

గోసుల మల్లికార్జున (ఫైల్)

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మర్తాడు గ్రామానికి చెందిన గోసుల మల్లికార్జున (38) తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో గత నాలుగేళ్లుగా వర్షాధారం, బోరుబావుల ద్వారా వేరుశనగ, వరి తదితర పంటలను సాగు చేస్తున్నారు. పంటల సాగు, బోర్ల వేయించేందుకు దాదాపు రూ.5 లక్షల వరకు అప్పులు చేశారు. వరుసగా పంటల్లో నష్టం రావడంతో చేసిన అప్పులు తీర్చే మార్గంలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మల్లికార్జునకు భార్య మల్లీశ్వరి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చంద్రబాబుతో కలిసి షర్మిల కుట్రలు

• మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై వైఎస్ షర్మిల కుట్రలు చేస్తున్నారని, ఆమె పూర్తిగా చంద్రబాబు ఉచ్చులో చిక్కుకుపోయారని మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. షర్మిల ఏం రాజకీయం చేయాలనుకుంటున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చిన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారని ప్రశ్నించారు. కోర్టు పరిధిలో ఉన్న వైఎస్ వివేకానంద రెడ్డి హత్యపై ఎలా మాట్లాడుతారన్నారు. 'షర్మిల చాలా విషయాల్లో యూటర్న్ తీసుకున్నారు. ఆమె చేస్తున్న రాజకీయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తలవంపులు తెచ్చేలా ఉంది' అని అన్నారు.

తెలుగు కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుమల

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతి పరిపాలనా భవనంలో డయల్ యువర్ ఇఒ కార్యక్రమం శుక్రవారం జరిగింది. 29 మంది భక్తులు 38 సమస్యలను ఫోన్ ద్వారా ఇఒకు తెలియజేశారు. తొలుత టిటిడి ఆధ్వర్యంలో తొలిసారిగా ముద్రించిన తెలుగు కేలండర్‌ను ఆవిష్కరించారు. వచ్చే వారం నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇఒ ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 9న ఉగాదిని పురస్కరించుకుని టిటిడి ఆస్థాన పండితులు ఆస్థానం, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారని తెలిపారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, చెన్నై, బెంగళూరులోని టిటిడి సమాచార కేంద్రాల్లోనూ పంచాంగం అందుబాటులో ఉంటుందన్నారు.

గూడ్స్ రైలులో మంటలు

ప్రజాశక్తి-తాడేపల్లి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తాడేపల్లి సమీపంలోని కృష్ణా కెనాల్ జంక్షన్ వద్ద బొగ్గుతో వెళ్తున్న గూడ్స్ రైలులో శుక్రవారం ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. రైల్వే సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది. రైల్వే సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. పుల్‌బూషియా నుంచి తమిళనాడులోని వెస్ట్ కోస్టు పేపరు మిల్లుకు బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు బోగిలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. దీనిని గమనించిన గూడ్స్ డ్రైవర్ కృష్ణా కెనాల్ వద్ద రైలును నిలిపివేశారు.

వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. బోగిలో అంటుకున్న మంటలను ఫైర్ సిబ్బంది ఆర్పివేయడంతో పెనుప్రమాదం తప్పింది.

పేపరు మిల్లు కార్మికులకు అండగా

రాష్ట్రవ్యాప్త ఉద్యమం

• సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం నిరంకుశ విధానాలను వీడి కార్మికుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. ఒకట్రెండు రోజుల్లో రాజమండ్రిలో ఆందోళన చేపట్టనున్నామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. పేపర్ మిల్లు కార్మికులు చేపట్టిన సమ్మెను శుక్రవారం మూడోరోజుకు చేరుకుంది. దీనికి మద్దతుగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు. నూతన వేతన ఒప్పందం కోసం కార్మికులు 72 గంటలుగా సమ్మె చేస్తున్నా యాజమాన్యం, అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని తెలిపారు. కార్మికులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారని, బాధ్యతాయుతంగా స్పందించాల్సిన యాజమాన్యం పూర్తి భిన్నంగా వ్యవహరిస్తూ వేతనం పెంచాల్సిన అవసరం లేదనడం సిగ్గు చేటని అన్నారు. ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం చివరి వేతన ఒప్పందం 2017తో ముగిసిందని తెలిపారు. గడిచిన ఏడేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు 300 నుంచి 400 శాతం పెరిగాయని తెలిపారు. ఏడాదికి రూ.200 కోట్లు నికర లాభాలు వస్తున్నట్లు గణాంకాలే చెబుతున్నాయని తెలిపారు. లాభాల్లో ఉన్నప్పటికీ కార్మికులకు యాజమాన్యం అన్యాయం చేస్తోందని వివరించారు. . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి అరుణ్ మాట్లాడుతూ మిల్లులోని కార్మిక సంఘాలు వేతన ఒప్పందం కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించకపోవడం వల్లే కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు టి మధు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై టిడిపి, వైసిపి అభ్యర్థులు తమ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పు నగర కార్యదర్శి కె జోజి మాట్లాడుతూ పేపరు మిల్లు యాజమాన్యం దిగొచ్చే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఐఎన్‌టియుసి నాయకులు మాధవ్ మాట్లాడుతూ కార్మికులు చేపట్టిన సమ్మెకు తమ యూనియన్ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

డిఆర్ఐ అధికారులపై దురుసు ప్రవర్తన ఘటనలో..

సిఎం రమేష్‌పై కేసు

ప్రజాశక్తి - చోడవరం (అనకాపల్లి)

అనకాపల్లి బిజెపి ఎంపి అభ్యర్థి సిఎం.రమేష్‌పై చోడవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులపై గురువారం దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారి విధులకు ఆటంకం కలిగించడం, వారు సేకరించిన ఫైళ్లను లాక్కోవడం ఘటనకు సంబంధించి ఆయనతో పాటు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. చోడవరం సిఐ బి శ్రీనివాసరావు శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. గాంధీ గ్రామంలో బుచ్చిరాజు అనే వ్యక్తి హోల్‌సేల్ ట్రైల్స్, మార్బుల్స్ వ్యాపారం చేస్తున్నారు. జిఎస్‌టి లెక్కల కోసం డిఆర్ఐ అధికారులు గురువారం అతని షాపునకు వచ్చారు. ఆ విషయాన్ని ట్రైల్స్ వ్యాపారి టిడిపి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ఎన్ఎస్.రాజుకు, బిజెపి అనకాపల్లి ఎంపి అభ్యర్థి సిఎం.రమేష్‌కు తెలిపారు. వారు వెంటనే అనుచరులతో అక్కడకు వచ్చి హడావుడి చేశారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో, డిఆర్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఆర్‌కె సోమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సిఎం రమేష్, టిడిపి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ఎన్ఎస్ రాజు, బుచ్చిబాబు ట్రేడర్స్ యజమానులు శిలపరశెట్టి శ్రీనివాసరావు, బుచ్చిబాబు, రామకృష్ణ, మరొకరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును అనకాపల్లి డిఎస్‌పి పర్యవేక్షిస్తున్నారని, దర్యాప్తు అనంతరం వివరాలు తెలుపుతామని సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

బ్యాంకులకు ఎగనామం పెట్టిన వ్యక్తి అధికారులపై జులుం : ధర్మశ్రీ విమర్శ

బ్యాంకులకు ఎగనామం పెట్టిన అనకాపల్లి బిజెపి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్.. డిఆర్ఐ అధికారులపై జులుం ప్రదర్శించడాన్ని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఖండించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా జీవనం సాగిస్తున్న తమ ప్రాంతంలో సిఎం రమేష్ వైఖరి వల్ల ఫ్యాక్షన్ రాజకీయాలు వస్తాయేమోనన్న భయం నెలకొందన్నారు. తనపై తీవ్ర ఆరోపణలు చేసిన సిఎం రమేష్‌పైనా, బుచ్చిబాబు ట్రేడర్స్ యజమాని శ్రీనివాసరావు, అతని కుమార్తెపైనా పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

ఇండియా వేదిక గుంటూరు ఎంపీ అభ్యర్థిగా జంగాల : సిపిఐ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇండియా వేదిక నుంచి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పోటీ చేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్, సిపిఎం, ఆమ్ ఆద్మీ, ఇండియా వేదికలో ఉన్న పార్టీలు బలపరిచిన సిపిఐ గుంటూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జంగాల కుమార్ విద్యార్థి దశ నుండి ఇప్పటి వరకు అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడ్డారని తెలిపారు. ఎంపి అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ అనేక మంది వ్యాపారులు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఒకవేళ వారు గెలిస్తే వారి స్వలాభం, వ్యాపారం చూసుకుంటారే తప్ప ప్రజల పక్షాన ఏమాత్రమూ పోరాటం చేయరని తెలిపారు. నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తనను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పాల్గొన్నారు.

రోజంతా విశ్రాంతి

• వైఎస్ భారతి రాకతో ఎవ్వరినీ కలవని సిఎం
• జగన్ పిలుపు కోసం నేతల ఎదురుచూపులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం అంతా విశ్రాంతి తీసుకున్నారు. ఏడు రోజుల పాటు బస్సు యాత్ర నిర్వహించిన ఆయన గురువారం నెల్లూరుకు చేరుకున్నారు. ఆయనను గురువారం రాత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డితోపాటు పలువురు నేతలు కలిశారు. సిఎం సతీమణి వైఎస్ భారతిరెడ్డి రాకతో శుక్రవారం ఎవ్వరికి సిఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కేవలం రోజంతా రాష్ట్ర పార్టీ వ్యవహారాలు, బిజినెస్ అంశాలకు సంబంధించి దంపతులు చర్చించుకున్నట్లు సమాచారం. జిల్లాలో ఇటీవల వైసిపి నుంచి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ముగ్గురు ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పార్టీని వీడారు. ప్రస్తుత అభ్యర్థుల బలాలు, బలహీనతలు పార్టీ తీసుకోబోయే చర్యలు వంటి అంశాలపై జిల్లా ముఖ్యనేతలను పిలిచి సిఎం మాట్లాడుతారని అందరూ భావించారు. ఏ ఒక్కరికీ అవకాశం దక్కలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు కోసం స్థానిక వైసిపి నేతలు ఎదురుచూసినా ఎవరికీ అవకాశం దక్కలేదు. మీడియాకు కూడా సమాచారం ఇవ్వలేదు.

నేడు 70 మందికి ఆహ్వానం..!

జిల్లాలోని 70 మంది ముఖ్యనేతలతో పాటు నియోజకవర్గానికి పది మంది చొప్పున నాయకులను శనివారం కలిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. నియోజవర్గ పరిస్థితులపై ఒక్కొక్కరితో ఐదు నిమిషాల పాటు మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

నేడు రోడ్‌షో, సిద్ధం సభ

శనివారం ఉదయం తొమ్మిది గంటలకు శిబిరం వద్ద నుంచి ప్రత్యేక బస్సులో బయల్దేరుతారు. నగరంలోని మెడికవర్ సెంటర్ మీదుగా కోవూరు కాస్రోడ్డు, సున్నపుబట్టి సెంటర్, తిప్ప, గౌరవరం మీదుగా ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వరకు రోడ్‌షోలో పాల్గొంటారు. భోజన విరామం అనంతరం కావలి క్రాస్‌రోడ్డు మీదుగా కావలి జాతీయ రహదారి చేరుకొని సాయంత్రం మూడు గంటలకు మేమంతా సిద్ధం బహిరంగ సభలో పాల్గొననున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పింఛన్ల పంపిణీ

• సిఎస్‌పై చర్యలు తీసుకోవాలి
• కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పింఛన్ల పంపిణీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. సిఎస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘానికి శుక్రవారం లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించి లబ్ధిదారులకు పథకాలు అందించాలని కేంద్ర ఎన్నికల సంఘం చేసిన సూచనను అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పింఛన్ల పంపిణీ గ్రామ సచివాలయాల వద్ద చేపట్టాలని సెర్ప్ సిఇఒ ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. ఇంటింటికీ పెన్షన్ల పంపిణీలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా 33 మంది పింఛనుదారులు మృతిచెందారని అన్నారు. తమ పార్టీని దోషిగా చేసి రాజకీయంగా లబ్ధి పొందేందుకు లబ్ధిదారులను 40 డిగ్రీల ఎండలో సచివాలయాలకు పిలిపించి కనీస సౌకర్యాలు కల్పించలేదని వివరించారు. సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛను అందించేలా ఆదేశాలివ్వాలని కోరారు. 33 మంది మృతికి కారణమైన అధికార పార్టీ నేతలపై, తమ పార్టీపై వైసిపి చేసిన విష ప్రచారంపైనా చర్యలు తీసుకోవాలన్నారు.

త్వరలో యుపిఐతో నగదు డిపాజిట్

యుపిఐ సాంకేతికతను మరింత విస్తరించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. తాజాగా నగదు డిపాజిట్లను సైతం యుపిఐ ద్వారా చేసే సదుపాయాన్ని త్వరలో తీసుకురానున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ మూడు రోజుల సమావేశాల అనంతరం శుక్రవారం దాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు క్యాష్ డిపాజిట్ మిషన్ (సిడిఎం) లో డెబిట్ కార్డు ద్వారా మాత్రమే నగదు డిపాజిట్ చేసే వెసులుబాటు ఉంది. త్వరలో యుపిఐని ఉపయోగించి కూడా సిడిఎంలో డబ్బును జమ చేసే వెసులుబాటును తీసుకొస్తున్నట్లు దాస్ తెలిపారు.

ది తెనాలి P & T ఎంప్లాయీస్ MACS LTD., తెనాలి

పాలకవర్గపు ఎన్నికల ప్రకటన

పాలకవర్గమునకు ఎన్నుకొనబడవలసిన అభ్యర్థుల సంఖ్య : 4
ఎన్నికలు నిర్వహించబడు తేది : 28-4-2024 ఆదివారం
స్థలం / సమయం : తెనాలి హెడ్ పోస్టాఫీసు నందు ఉదయం 8-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు
నామినేషన్ పత్రములు దాఖలు చేయు తేది : 19-4-2024 శుక్రవారం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు
నామినేషన్ పత్రములు పరిశీలన చేయు తేది : 20-4-2024 శనివారం ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు
నామినేషన్ పత్రములు ఉపసంహరణ తేది : 21-4-2024 ఆదివారం వరకు

పాలకవర్గమునకు పోటీ వున్నచో ది.28-4-2024 న రహస్య పద్ధతి ద్వారా ఓటింగ్ జరుపబడును.

ఇట్లు
తెనాలి
తేది: 6-4-2024
ఎన్.వి.ఎల్.నరసింహాచార్యులు,
ఎలక్షన్ ఆఫీసర్.

ICICI Home Finance | కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (తూర్పు), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: డో.నం. 13-1-54, 1వ అంతస్తు, దా॥ ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, రామయ్య వీధి, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

[రూల్ 8(6)కు నిబంధన చూడుము]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసులు. లోన్ ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయి	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	పాటోజు అరుణ (రుణగ్రహీత), పాటోజు లక్ష్మణ శివ వరప్రసాదరావు (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: LHKKN00001344762 & LHKKN00001344761	"ఎన్ ని హైట్స్" గా పేరున్న భవనంలోని రెండువ అంతస్తులో ఫ్లాట్ నం.ఎన్2 భాక్ నం.7లో కుదించబడిన అపార్టుమెంట్‌గా పేరున్న/ లే అవుట్ లో ఫ్లాట్ నం.6, సర్వే నం.50/2, ఎల్.పి.నం.108/85, కాకినాడ రూరల్, వకలపూడి గ్రామ పంచాయతీ, తూర్పు గోదావరి జిల్లా.	Rs. 30,08,464/- March 28, 2024	Rs. 29,13, 750/- Rs. 2,91, 380/-	May 06, 2024 11:00 AM 03:00 PM	May 15, 2024 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబిటెక్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. **14 మే, 2024న సా.5.00 గం.**లోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, డో.నం.13-1-54, 1వ అంతస్తు, దా॥ ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, రామయ్య వీధి, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001** లేదా 14 మే, 2024న సా.04:00 గం.లోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, డో.నం.13-1-54, 1వ అంతస్తు, దా॥ ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, రామయ్య వీధి, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001** లేదా **14 మే, 2024న సా.05:00 గం.**లోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్"** పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి పామ్రు మండలం, తూర్పు గోదావరి వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, **9920807300** మీద **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ **పార్టనర్ నెక్సెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్**ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి.

తేది: 06 ఏప్రిల్, 2024
ప్రదేశం: తూర్పు గోదావరి
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

CSB Bank Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 15th April 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

S.No.	Branch Name	Account Name	Client ID	No. of Acc.	Bal. Outstanding as on 01-04-2024	Weight (grams)
201	PEDDAPURAM	PEDAPUDI CHANDRAKANTH	4677141	1	87116.18	17.6
202	PEDDAPURAM	PRATHIPATI SATTIBABU	4467187	1	488736.32	99.6
203	PEDDAPURAM	RELLI SRINIVAS	4588893	2	167123.33	34.6
204	PEDDAPURAM	SHAKE DARGA SAHEBE	4679742	1	111640.67	22.4
205	PEDDAPURAM	SIMMA VENKATARAMANA	7726445	3	670066.84	140.6
206	PEDDAPURAM	SINGAM DEVI	4447679	4	687279.64	144.3
207	PEDDAPURAM	SINGAM SATYANARAYANA	4440542	1	220077.49	44.8
208	PEDDAPURAM	SINGAM VENKATARAMANA	4440524	1	220077.49	44.6
209	PEDDAPURAM	SUNKARA SRIRAMA CHANDRA MURTY	7388664	2	317772.89	64.2
210	PEDDAPURAM	THALLURI RATHNAM	4567087	4	512796.31	108.7
211	PEDDAPURAM	THOTA RANI	4689019	4	408860.88	83.9
212	PEDDAPURAM	THUMMALAPALLI SRUJAN BABU	7481300	1	664526.22	134
213	PEDDAPURAM	TIRUMALASETTI RAJU	4546323	2	231906.83	47
214	PEDDAPURAM	VERRIGHUKKA SATISH	4509538	1	124719.2	25.4
215	PEDDAPURAM	VIRODULA DHANALAKSHMI	7764544	1	597377.97	121.4
216	PEDDAPURAM	YARRA VENUKUMARI	4514523	1	220808.25	44.4
217	PEDDAPURAM	YEDLA AJAYKUMAR	4424048	4	259427.37	53.9
218	TUNI	ADAPA DEVI KATHYAYINI	7637730	1	114234.57	23
219	TUNI